www.siddipetpower.com

# సిద్దిపేట పవర్


SIDDIPET POWER
TELUGU DAILY

తెలుగు దినపత్రిక

## పలు జిల్లాలకు రెడ్, ఆరెంజ్ అలర్ట్..
## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి..

**హైదరాబాద్ ఏప్రిల్ 22(సిద్దిపేట పవర్):**

తెలంగాణలో ఎండల తీవ్రత పెరిగింది. రాగల నాలుగు రోజుల పాటు ఎండ తీవ్రత అధికంగా ఉంటుందని వాతావరణ శాఖ ప్రకటించింది. ఉత్తర తెలంగాణ జిల్లాలో గరిష్ఠంగా 44 డిగ్రీలు నమోదయ్యే అవకాశం ఉందని ఆరెంజ్ హెచ్చరికలు జారీ చేసింది. మిగతా జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ చేసింది. వడగాల్పుల తీవ్రత కారణంగా మధ్యాహ్నం వేళ ప్రజలు బయటకు రావొద్దని సూచించింది. మంగళవారం నిర్మల్ జిల్లా దస్తురాబాద్‌లో అత్యధికంగా 44.5 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది.



సంపుటి: 01 సంచిక: 34 హైదరాబాద్ బుధవారం 23-04-2025 పేజీలు: 04 ఎడిటర్ : తుక్కోజు గణేష్ బాబు

# ఆపరేషన్ కర్రిగుట్టలు..

కర్రిగుట్టల్లో భారీ ఆపరేషన్

## అసలు ఏం జరుగుతోంది..?

మావోయిస్టులపై భద్రతా బలగాల దాడి


హిడ్మా కోసం సీఆర్పీఎఫ్ కూంబింగ్



02

# సర్వం సిద్ధం!

22 ఏళ్ళ తర్వాత హైదరాబాద్ జిల్లా స్థానిక సంస్థల ఎన్నికలకు పోలింగ్..



02

నేడు జీహెచ్‌ఎంసీలో స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నిక


స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికకు సర్వం సిద్ధం

ఉదయం 8 గంటల నుంచి 4 వరకు పోలింగ్

ఏప్రిల్ 25న కౌంటింగ్, ఫలితాల ప్రకటన

## మా ప్రభుత్వంలో దేనికి గ్యారెంటీ లేదు

- సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న ఆడియో
- తాగు నీటి సమస్య తీర్చాలని ఎమ్మెల్యేని కోరిన వ్యక్తి
- త్వరలోనే నియోజకవర్గానికి 2 కోట్లు వస్తాయన్న ఎమ్మెల్యే
- ఎప్పుడు వస్తాయని అడిగితే గ్యారెంటీ లేదని చెప్పిన సంజీవ రెడ్డి



02

## మోదీ పర్యటనకు భారీ ఏర్పాట్లు

సభా ప్రాంగణానికొచ్చే రోడ్లకు మెరుగులు

ఎక్కడా ట్రాఫిక్ జామ్ లేకుండా చర్యలు

సభికులకు అల్పాహారం, తాగునీరు, మజ్జిగ పండ్లు, భోజనం.. 10 పార్కింగ్ స్థలాలు

29వ తేదీ నాటికి మొత్తం ఏర్పాట్లు పూర్తి

మే 2న అమరావతికి ప్రధాని శంకుస్థాపన

ఏర్పాట్లపై మంత్రివర్గ ఉపసంఘం సమీక్ష





02

## పకడ్బందీగా భూభారతి అమలు చేస్తాం

'ధరణి'తో నష్టపోయిన రైతులందరికీ న్యాయం

అందరి ఆమోదయోగ్యంతోనే భూ భారతి చట్టాన్ని తీసుకొచ్చాం..

అధికారులు భూ భారతి చట్టాన్ని దుర్వినియోగం చేస్తే కఠిన చర్యలు: మంత్రి పొంగులేటి



02

## బ్యాంకాక్‌లో ఉద్యోగాలిప్పిస్తామని ఎర..

- బందీగా రంగారెడ్డి యువత
- సైబర్ నేరగాళ్ల వలలో బందీగా రంగారెడ్డి యువత
- కేంద్ర మంత్రి బండి సంజయ్ జోక్యం
- 4 మంది బందీలకు విముక్తి
- బండి సంజయ్ కు థ్యాంక్స్ చెప్పిన బాధితులు
- త్వరలోనే మరికొందరిని రప్పిస్తామన్న బండి సంజయ్
- బ్రోకర్ల వలలో పడి యువత మోసపోవద్దని సూచన





02

# రేవంత్ రెడ్డి ప్రైవేట్ సైన్యంలా పోలీసులు

లగచర్లలో మహిళలపైనా దాడులు చేశారు

బాధితుల పక్షాన ఎన్ హెచ్ ఆర్ సీకి వెళ్లాం

రేవంత్ రెడ్డి స్థానిక ఎమ్మెల్యేగా, హోంమంత్రిగా, సీఎంగా సిగ్గుపడాలి : కేటీఆర్



**హైదరాబాద్ ఏప్రిల్ 22(సిద్దిపేట పవర్):**

లగచర్ల ఘటనపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రంగా స్పందించారు. గిరిజనుల పట్ల జరిగిన అన్యాయాన్ని, పోలీసుల ప్రవర్తనను, రాష్ట్ర ప్రభుత్వ తీరును ఆయన తీవ్రంగా విమర్శించారు. లగచర్ల గ్రామస్తుల హక్కుల కోసం బీఆర్ఎస్ పోరాడుతుందంటూ ఢంకా మోగించారు. బీఆర్ఎస్ బహిరంగ సభ కోసం లగచర్ల గిరిజన ఆడబిడ్డలు స్వచ్ఛందంగా లక్ష రూపాయలు విరాళంగా అందించారు. ఇది రాజకీయ సభలకు సాధారణంగా లభించే విరాళం కాదు, వారి ఆత్మబలమైన సంకేతం. "బీఆర్ఎస్ లాంటి పార్టీ మాకు అండగా ఉంది కాబట్టే మేము ఈ సహాయం చేస్తున్నాం," అని ఆడబిడ్డలు పేర్కొనడం విశేషం. ప్రభుత్వం 40 మంది లగచర్ల రైతులను అరెస్టు చేసి జైళ్లలో చిత్రహింసలకు గురిచేసిందని కేటీఆర్ ఆరోపించారు. ముఖ్యంగా హీర్యా నాయక్ అనే రైతుకు గుండెనొప్పి వచ్చినప్పుడు కూడా పోలీసులు కట్టేసిన సంకెళ్లతోనే ఆసుపత్రికి తరలించారని, ఇది మానవత్వానికి వ్యతిరేకమని మండిపడ్డారు.

లగచర్ల ఘటనపై జాతీయ మానవ హక్కుల కమిషన్, ఎస్సీఎస్టీ కమిషన్‌లు స్పందించాయని, పోలీసులు అప్రజాస్వామికంగా ప్రవర్తించారని రిపోర్ట్‌లో పేర్కొన్నట్లు కేటీఆర్ వెల్లడించారు. "పోలీసులు ప్రయివేటు సైన్యంలా, మానవ మృగాల్లా

మిగతా 2వ పేజీలో

## మళ్లీ అధికారం మాదే..



03

మాది రైతు ప్రభుత్వం.. నిజామాబాద్ లో రైతు మహోత్సవం నిర్వహిస్తున్నాం..

బీఆర్ఎస్ రైతు వ్యతిరేక పార్టీ.. రైతుల గురించి మాట్లాడే అర్హత లేదని వెల్లడి..

మళ్లీ అధికారం మాదే.. రాబోయే ఎన్నికల్లో 90 నుంచి 100 సీట్లు గెలుస్తాం: మహేష్ గౌడ్

# లేడీ అఘోరీ అరెస్ట్


## పూజల పేరుతో లక్షల్లో మోసం..

ఉత్తరప్రదేశ్ ,మధ్య ప్రదేశ్ సరిహద్దుల్లో అఘోరీని అదుపులోకి తీసుకుని నగరానికి తీసుకువస్తున్నారు మోకిలా పోలీసులు

**హైదరాబాద్ ఏప్రిల్ 22(సిద్దిపేట పవర్):**

లేడీ అఘోరీకి ఊహించని షాక్ ఇచ్చారు పోలీసులు. ఇటీవల పూజల పేరుతో తనను లక్షల్లో మోసం చేశాడని ఓ సినీ లేడీ ప్రొడ్యూసర్ పోలీసులకు ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే. పూజల పేరుతో తొమ్మిదిన్నర లక్షలు తీసుకుని మోసం చేశాడనే ఫిర్యాదుతో కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేశారు మోకిలా పోలీసులు. ఈ క్రమంలో మోకిలా పోలీసులు

మిగతా 2వ పేజీలో



02

# లేడీ అఘోరీ అరెస్ట్

మొదటిపేజి తరువాయి

లేడీ అఘోరీని చీటింగ్ కేసులో అరెస్ట్ చేశారు. ఉత్తరప్రదేశ్ ,మధ్య ప్రదేశ్ సరిహద్దుల్లో అఘోరీని అదుపులోకి తీసుకుని నగరానికి తీసుకువస్తున్నారు మోకిలా పోలీసులు. అఘోరీతో పాటు ఇటీవల తను వివాహం చేసుకున్న వర్షిణిని కూడా నగరానికి తరలిస్తున్నారు పోలీసులు.

రంగారెడ్డి జిల్లా, శంకర్ పల్లి మండలం, ప్రొద్దుటూర్ మండలానికి చెందిన లేడీ ప్రొడ్యూసర్ లేడీ అఘోరీ శివ విష్ణు బ్రహ్మ అల్లూరి మోసాలను ఇటీవల బయటపెట్టింది. లేడీ అఘోరీతో 6 నెలల క్రితం పరిచయం అయినట్లు తెలిపింది. పరిచయం అయిన 2 నెలల తర్వాత ప్రొద్దటూర్ లోని ప్రగతి రిసార్ట్స్ కు డిన్నర్ కు వచ్చిందని వెల్లడించింది. అప్పటి నుంచి తరచుగా ఫోన్ చేస్తూ వ్యక్తిగత విషయాలను తెలుసుకునేదని తెలిపింది. ఒక పూజ చేస్తే అంతా మంచి జరుగుతుందని మాయమాటలు చెప్పి నమ్మించిందని ఆ మహిళా ప్రొడ్యూసర్ వెల్లడించింది. లేడీ అఘోరీ మాటలు నమ్మి పూజకు అంగీకరించానని తెలిపింది.

వారం రోజుల్లో పూజ చేద్దామని అందుకు ఖర్చుల కోసం రూ. 5 లక్షలు లేడీ అఘోరీ అకౌంట్ లో వేశానని తెలిపింది. ఆ తర్వాత పూజ కోసం యూపీలోని ఉజ్జయినిలోని ఫాంహౌస్ లోకి తీసుకెళ్లి పూజ చేసిందని తెలిపింది. మరుసటి రోజు మరో రూ. 5 లక్షలు తన అకౌంట్ లో వేయాలని లేకపోతే పూజ విఫలమై కుటుంబం నాశనమవుతుందని లేడీ అఘోరి భయపెట్టిందని చెప్పింది. అఘోరి మాటలకు భయపడిపోయి రూ. 5 లక్షలు అకౌంట్ లో వేశానని ఇలా మొత్తం రూ. 10 లక్షలు ముట్టజెప్పానని పోలీసుల ఫిర్యాదులో పేర్కొంది. దీన్ని అలుసుగా చేసుకుని అఘోరి మాతతో పూజ పూర్తి చేసుకున్నావు కనుక ఇంకా రూ. 5 లక్షలు ఇవ్వాలని లేదంటే నిన్ను, కుటుంబ సభ్యులను మంత్ర శక్తులతో అంతమొందిస్తానని.. బెదిరింపులకు పాల్పడ్డట్లు కంప్లైంట్ లో పేర్కొంది.

# రేవంత్ రెడ్డి ప్రైవేట్ సైన్యంలా పోలీసులు

మొదటిపేజి తరువాయి

ప్రవర్తించారన్న ఆరోపణలు నిజమయ్యాయి," అని వ్యాఖ్యానించారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో చెట్ల నరకడం, లగచర్ల రైతులపై దాడి వంటి అంశాలపై సుప్రీంకోర్టు నియమించిన కమిటీ, జాతీయ మానవ హక్కుల సంఘం తీవ్ర విమర్శలు చేసినట్లు కేటీఆర్ పేర్కొన్నారు. ఇది కాంగ్రెస్ ప్రభుత్వానికి నైతిక పరాభవంగా నిలిచిందన్నారు.

"రేవంత్ రెడ్డి స్థానిక ఎమ్మెల్యేగా, హోంమంత్రిగా, ముఖ్యమంత్రిగా ఉండడానికి అర్హత కోల్పోయారు. వెంటనే సీఎం పదవికి రాజీనామా చేయాలి," అంటూ బీఆర్ఎస్ డిమాండ్ చేసింది. "కొడంగల్ ప్రాంతంలోని ఆడబిడ్డలకు జరిగిన అవమానం వల్ల రేవంత్ రెడ్డి వారికి బహిరంగంగా క్షమాపణ చెప్పాలి," అని కేటీఆర్ స్పష్టం చేశారు. లగచర్ల రైతులపై దాడి చేసిన పోలీసులను సర్వీసు నుండి తొలగించాలని డిమాండ్ చేసిన కేటీఆర్, "చర్యలు తీసుకోకపోతే మళ్లీ సుప్రీంకోర్టును ఆశ్రయించాల్సి వస్తుంది," అని హెచ్చరించారు. "ప్రభుత్వంలో ఉన్నప్పుడు చేసిన తప్పులకు పదవీ విరమణ తర్వాత కూడా వదిలిపెట్టం," అని అధికారులకు హెచ్చరికలు చేశారు. ప్రభుత్వం లగచర్లలో భూసేకరణ చర్యలను తక్షణమే నిలిపివేయాలని బీఆర్ఎస్ డిమాండ్ చేసింది. ప్రజల భూములను బలవంతంగా స్వాధీనం చేసుకోవడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని విమర్శించింది.

# మోదీ పర్యటనకు భారీ ఏర్పాట్లు

- సభా ప్రాంగణానికొచ్చే రోడ్లకు మెరుగులు
- ఎక్కడా ట్రాఫిక్ జామ్ లేకుండా చర్యలు
- సభికులకు అల్పాహారం, తాగునీరు, మజ్జిగ
- పండ్లు, భోజనం.. 10 పార్కింగ్ స్థలాలు
- 29వ తేదీ నాటికి మొత్తం ఏర్పాట్లు పూర్తి
- మే 2న అమరావతికి ప్రధాని శంకుస్థాపన
- ఏర్పాట్లపై మంత్రివర్గ ఉపసంఘం సమీక్ష

హైదరాబాద్ ఏప్రిల్ 22(సిద్దిపేట పవర్):

ప్రధాని నరేంద్ర మోదీ అమరావతి పర్యటనకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేస్తున్నారు. ఎక్కడా పొరపాట్లకు తావు లేకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నారు. మే 2వ తేదీన రాజధాని అమరావతి శంకుస్థాపన కార్యక్రమంలో ప్రధాని పాల్గొంటున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో ఆయన పర్యటన ఏర్పాట్ల నిమిత్తం ఏర్పాటైన మంత్రివర్గ ఉపసంఘం సోమవారం విజయవాడలోని జలవనరుల శాఖ రైతు శిక్షణా కేంద్రంలో సమావేశమైంది. ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ.. ప్రధాని కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు అన్ని శాఖల అధికారులు పూర్తి సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమానికి వచ్చే వారందరికీ ఎలాంటి అసౌకర్యం కలగకుండా, ముఖ్యంగా ఆహారం, తాగునీరు వంటి వసతుల కల్పనలో ఏ మాత్రం రాజీపడరాదని అధికారులకు స్పష్టం చేశారు. ప్రధాని సభా ప్రాంగణానికి చేరుకునే రహదారులను మెరుగుపరచాలని సూచించారు. మంత్రి నారాయణ మాట్లాడుతూ... ప్రధాని పర్యటన రోజు ఎక్కడా ట్రాఫిక్ జామ్ లేకుండా చూడాలని పోలీసుల అధికారులను ఆదేశించారు. గ్రామీణ రహదారులు అయినందున ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. గతంలో చిలకలూరిపేట, విశాఖపట్నంలో ప్రధాని పర్యటన సందర్భంగా జరిగిన చిన్న చిన్న పొరపాట్లు పునరావృతం కాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ.. మోదీ సభను విజయవంతం చేసేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని చెప్పారు. షెడ్యూల్ ప్రకారం ప్రధాని మోదీ మే 2వ తేదీ మధ్యాహ్నం 3 గంటలకు గన్నవరం విమానాశ్రయానికి చేరుకుంటారని సీఎస్ విజయానంద్ తెలిపారు.

అక్కడి నుంచి హెలికాప్టర్‌లో రాష్ట్ర సచివాలయం సమీపంలోని హెలిప్యాడ్‌కు చేరుకుంటారని, అక్కడి నుంచి రోడ్డు షో ద్వారా సచివాలయం వెనుక వైపు గల ప్రధాన వేదిక వద్దకు చేరుకుంటారని వివరించారు. ఈ కార్యక్రమానికి సంబంధించి విధులు కేటాయించిన అధికారులు తమ బృందాలతో కలసి అప్పగించిన పనులు సక్రమంగా జరిగేలా చూడాలన్నారు. ఏర్పాట్లలో ఇతర ఏ విధమైన సమస్యలున్నా నోడల్ అధికారి వీరపాండ్యన్‌తో సమన్వయం చేసుకుని పరిష్కరించుకోవాలని సూచించారు. ప్రధాని కార్యక్రమాల పర్యవేక్షణ నోడల్ అధికారి వీరపాండ్యన్ ప్రజెంటేషన్ ద్వారా పర్యటన ఏర్పాట్లను వివరిస్తూ ప్రధాని షెడ్యూల్‌ను ప్రకటించారు. రెండు గంటల పాటు సాగే ప్రధాని పర్యటనకు విస్తృతమైన ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు.

**10 పార్కింగ్ స్థలాలు**

ప్రధాని పర్యటనకు సంబంధించి 10 పార్కింగ్ స్థలాలను ఏర్పాటు చేసి అక్కడ తాగునీరు తదితర ఏర్పాట్లు చేస్తున్నట్లు వీరపాండ్యన్ తెలిపారు. వీవీఐపీలకు కరకట్ట, సీడ్‌యాక్సిస్ రోడ్లను ప్రత్యేకంగా కేటాయించనున్నట్టు తెలిపారు. సామాన్య ప్రజలు సభా ప్రాంగణానికి చేరుకునేందుకు వీలుగా విజయవాడ నుంచి మరో రెండు రూట్లు, గుంటూరు నుంచి నాలుగు రూట్లు, మరికొన్ని తాత్కాలిక రూట్లను కూడా ట్రాఫిక్‌కు అంతరాయాలు లేకుండా సిద్ధం చేయనున్నట్లు పేర్కొన్నారు. ఆయా రోడ్లన్నీ గుంతలులు లేకుండా తీర్చిదిద్దాలని ఆర్‌అండ్‌బీ అధికారులకు సూచించారు. వివిధ జిల్లాల నుంచి సభకు తీసుకొచ్చే వారందరికీ అల్పాహారం, తాగునీరు, మజ్జిగ, పండ్లు, భోజనం వంటివి పంపిణీ చేయాలని సంబంధిత ఇన్‌చార్జులకు సూచించారు. ఈ విషయంలో రాజీపడొద్దని, ఎక్కడా ఫిర్యాదులు రాకుండా చూసుకోవాలన్నారు. ఈ నెల 29వ తేదీ సాయంత్రానికి మొత్తం ఏర్పాట్లన్నీ పూర్తి చేయాలని అధికారులకు చెప్పారు. 30 తేదీన రిహార్సల్ ఉంటుందని, తదుపరి ఎస్పీజీ రిహార్సల్స్ ఉంటాయని తెలిపారు. ఏర్పాట్లకు సంబంధించి ఆయా అధికారులు ప్రతిరోజు సాయంత్రం 4 గంటలకు డైలీ నివేదికను సమర్పించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జీఏడీ ముఖ్యకార్యదర్శి ముకేశ్ కుమార్ మీనా, మున్సిపల్‌శాఖ ముఖ్యకార్యదర్శి ఎస్.సురేశ్ కుమార్, సీఆర్‌డీఏ కమిషనర్ కన్నబాబు, అదనపు పోలీసు డైరెక్టర్ జనరల్ మధుసూదన్‌రెడ్డి, ఎన్టీఆర్, కృష్ణా, గుంటూరు జిల్లాల కలెక్టర్లు లక్ష్మీశ, బాలాజీ, నాగలక్ష్మి, వివిధ శాఖల అధికారులు, పోలీసు అధికారులు పాల్గొన్నారు.



# బ్యాంకాక్‌లో ఉద్యోగాలిప్పిస్తామని ఎర..

- బందీగా రంగారెడ్డి యువత
- సైబర్ నేరగాళ్ల వలలో బందీగా రంగారెడ్డి యువత
- కేంద్ర మంత్రి బండి సంజయ్ జోక్యం
- 4 మంది బందీలకు విముక్తి
- బండి సంజయ్ కు థ్యాంక్స్ చెప్పిన బాధితులు
- త్వరలోనే మరికొందరిని రప్పిస్తామన్న బండి సంజయ్
- బ్రోకర్ల వలలో పడి యువత మోసపోవద్దని సూచన

హైదరాబాద్ ఏప్రిల్ 22(సిద్దిపేట పవర్):

బ్యాంకాక్ లో మంచి ఉద్యోగం ఇప్పిస్తామని ఆశ చూపి మయన్మార్ కేంద్రంగా సైబర్ ఫ్రాడ్ కేఫ్ లో బందీలుగా మారి బలవంతంగా సైబర్ వెట్టిచాకిరికి గురవుతున్న తెలంగాణకు చెందిన యువతకు విముక్తి లభించింది. వీరిలో ముగ్గురు తెలంగాణకు చెందిన వారు కాగా, మరొకరు ఏపీకి చెందిన వ్యక్తి. కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా ఆదేశాల మేరకు కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ ప్రత్యేక చొరవ తీసుకుని వీరిని స్వదేశానికి రప్పించారు.

బ్యాంకాక్ లో మంచి జాబ్ ఉందని, ప్రతినెలా లక్షల రూపాయల జీతం వస్తుందని బ్రోకర్ ఆశ చూపడంతో వీరంతా నిజమేనని నమ్మి మోసపోయారు. ఇదే విషయంపై రంగారెడ్డి జిల్లా హయత్ నగర్ మండలం కోహెడకు చెందిన మయన్మార్ బాధితుడు రాకేష్ రెడ్డి మాట్లాడుతూ.. "మా ఏరియాలో ఉండే యశ్ నాథ్ గౌడ్ అనే వ్యక్తి బ్యాంకాక్ లో మంచి ఉద్యోగం ఉందని ఆశ చూపడంతో నిజమేనని నమ్మా. జగిత్యాలలోని బ్రోకర్ల ఏజెంట్ (టీం లీడర్) వంశీకృష్ణ వద్దకు తీసుకుపోయిండు. వంశీకృష్ణే నన్ను ఇంటర్వ్యూ చేశాడు. బ్యాంకాక్ కు 200 కి.మీల దూరంలోనే జాబ్ అని చెప్పి తీసుకుపోయారు. తీరా అక్కడికిపోతే రోజుకు 16 గంటల పని అప్పగించారు. ఆ పని ఏందంటే సైబర్ క్రైమ్. ఆ పని చేయకపోతే భోజనం కూడా పెట్టకపోయేవాళ్లు. 5 నెలలు ఆ కంపెనీలో పనిచేశా. అట్లాంటి పనిచేయడం నాకిష్టం లేక మొండికేశా. దీంతో అక్కడున్న చైనీస్ వాళ్లు నా పాస్ పోర్టు గుంజుకున్నరు. అన్నం కూడా పెట్టకుండా హింసించారు. అయినా వినకపోవడంతో వాళ్లు అక్కడున్న ఆర్మీ వాళ్లకు చెప్పి మేం దొంగతనంగా ఆ దేశానికి వచ్చామని చెప్పి ఆర్మీ వాళ్లకు పట్టించారు. వాళ్లు మమ్ముల్ని జైల్లో వేశారు" అని బాధితుడు వాపోయారు.

ఇటీవల మయన్మార్ నుంచి వందలాది మంది తనలాంటి బాధితులను కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ స్వదేశానికి రప్పించారని తెలుసుకుని కుటుంబ సభ్యులకు సమాచారమిచ్చానని రాకేష్ రెడ్డి తెలిపారు. "మా నాన్న యాదిరెడ్డి బండి సంజయ్ సార్ కు లెటర్ రాసిన వెంటనే స్పందించి విదేశాంగ శాఖకు లేఖ రాయడంతోపాటు వెంటనే మమ్ముల్ని స్వదేశానికి రప్పించేందుకు అన్ని రకాల చర్యలు తీసుకున్నారు. బండి సంజయ్ సార్ కు మా కుటుంబమంతా రుణపడి ఉంటుంది." అని పేర్కొన్నారు. రాకేశ్ రెడ్డితోపాటు కోహెడకు చెందిన ఏ.శివశంకర్, కరీంనగర్ జిల్లాకు చెందిన కనూరి గణేశ్ తోపాటు ఆంధ్రప్రదేశ్ కు చెందిన ఆకుల గురు యువకిశోర్ బ్రోకర్ల బారిన పడి మయన్మార్ లో సైబర్ క్రైం వెట్టి చాకిరి చేస్తూ తీవ్రమైన హింసలకు గురయ్యారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ మయన్మార్ లో పలువురు తెలుగు రాష్ట్రాల యువతతోపాటు వందలాది మంది భారతీయులు సైబర్ క్రైమ్ వెట్టి చాకిరి చేస్తున్నట్లు తమకు సమాచారం ఉందని, త్వరలోనే వారందరినీ స్వదేశానికి రప్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు.



# సర్వం సిద్ధం!

- నేడు జీహెచ్ఎంసీలో స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నిక
- స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికకు సర్వం సిద్ధం
- ఉదయం 8 గంటల నుంచి 4 వరకు పోలింగ్
- ఏప్రిల్ 25న కౌంటింగ్, ఫలితాల ప్రకటన

హైదరాబాద్ ఏప్రిల్ 22(సిద్దిపేట పవర్):

హైదరాబాద్ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికకు సర్వం సిద్ధమైంది. నేడు జీహెచ్ఎంసీలో హైదరాబాద్ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికలు జరగనున్నాయి. ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 వరకు పోలింగ్ జరగనుంది. రేపు జరిగే ఎన్నికకు ఏప్రిల్ 25న కౌంటింగ్ చేసి ఫలితాల ప్రకటిస్తారు. జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలోనే పోలింగ్, కౌంటింగ్ కు ఏర్పాట్లు చేశారు. రేపటి ఎన్నికకు ఎక్స్ అఫిషియో సభ్యులు, కార్పొరేటర్లకు రెండు వేరువేరు పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఎంఐఎం, బీజేపీ పార్టీల మధ్య జరగనున్న ఎమ్మెల్సీ పోటీ జరగనుంది.. ఎంఐఎం అభ్యర్థిగా మీర్జా రియాజ్ ఉల్ హసన్, బీజేపీ అభ్యర్థిగా గౌతమ్ రావు బరిలోకి దిగనున్నారు.. ఎన్నికలో మొత్తం ఓటర్లు సంఖ్య 112.. అందులో కార్పొరేటర్ల సంఖ్య 81.. ఎక్స్ అఫీషియో సభ్యుల సంఖ్య 31 ఉంది..

పార్టీల వారిగా బలాబలాలు చూస్తే.. ఎంఐఎంకు 41 కార్పొరేటర్లు, 9 ఎక్స్ అఫీషియో సభ్యులు మొత్తం 50 మంది ఓటర్లు ఉన్నారు. బీజేపీకి 18 కార్పొరేటర్లు, 6 ఎక్స్ అఫీషియో సభ్యులు మొత్తం 24 మంది ఓట్లు ఉన్నాయి. కాంగ్రెస్ కు ఏడుగురు కార్పొరేటర్లు, ఏడుగురు ఎక్స్ అఫీషియో సభ్యులు మొత్తం 14 మంది ఉండగా.. బీఆర్ఎస్‌కు 15 కార్పొరేటర్లు, 9 ఎక్స్ అఫీషియో సభ్యులు మొత్తం 24 మంది ఓటర్లు ఉన్నారు. సరిపడ సంఖ్య బలం లేకున్నా తొలి సారి హైదరాబాద్ స్థానిక సంస్థల ఎన్నికల బరిలో నిలిచింది బీజేపీ.. 22 ఏళ్ళ తర్వాత హైదరాబాద్ జిల్లా స్థానిక సంస్థల ఎన్నికలకు పోలింగ్ జరగనుంది..




# ఆపరేషన్ కర్రిగుట్టలు.. అసలు ఏం జరుగుతోంది..?

- కర్రిగుట్టల్లో భారీ ఆపరేషన్
- మావోయిస్టులపై భద్రతా బలగాల దాడి
- హిడ్మా కోసం సీఆర్పీఎఫ్ కూంబింగ్

హైదరాబాద్ ఏప్రిల్ 22(సిద్దిపేట పవర్):

ఆపరేషన్ కర్రిగుట్టలు ఇప్పుడు హాట్ టాపిక్ గా మారింది..చతిస్గడ్ తెలంగాణలో నడుస్తున్న హాట్ టాపిక్ ..కర్రెగుట్టలే టార్గెట్గా భద్రతా బలగాలు ఆపరేషన్ మొదలుపెట్టాయి.. వేలమంది భద్రత బలగాలు ఇప్పుడు కర్రే గుట్టల వైపు దూసుకొనికుని వెళ్తున్నాయి.. ఏ క్షణం లో ఒక భారీ ఎన్కౌంటర్ జరిగే అవకాశం ఉంది.. అంతేకాకుండా వందల కిలోమీటర్ల విస్తీర్ణంలో ఉన్న కర్రిగుట్టలో భారీ ఆపరేషన్ జరుగుతుంది.. హత్యకాండను వెంటనే ఆపాలని పౌరసంగాలు డిమాండ్ చేస్తున్నాయి.. ఈమెరకు పౌర సంఘాలు ఏకంగా సమావేశం పెట్టి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసేయ్.. ఒకవైపు చర్చల ప్రతిపాదనలు ముందుకు తెస్తూనే మరోవైపు హత్యాకాండ కొనసాగించడం దుర్మార్గమని ప్రజాసంఘాలు ఆక్షేపిస్తున్నాయి.. మరోవైపు కర్రెగుటలా కింది భాగంలో మందు పాత్రలు ఏర్పాటు చేశామని ఆ ప్రాంతానికి ఎవరూ రావద్దని ఆదివాసులను మావోయిస్టు లు హెచ్చరించారు ..ఇది ఆదివాసుల జీవన విధానానికి భంగం కలిగించే విధంగా ఉందని పోలీసులు చెప్పారు..

ఆదివాసుల జీవన విధానానికి భంగం కలిగిస్తున్న మావోయిస్టులకు తగిన విధంగా బుద్ధి చెప్తామని పోలీసులు అంటున్నారు ..ఏది ఏమైనాపటికి కర్రీగుట్టలో అసలు ఏం జరుగుతుంది? కర్రీగుట్టలే టార్గెట్ గా ఇప్పుడు భద్రత బలగాలు ఎందుకు ముందుకు వెళ్తున్నాయి.. అసలు కర్రిగుట్ట అడవుల్లో ఎవరు బాగా వేసుకున్నారు ..వేల సంఖ్యలో మావోయిస్టులు అక్కడ బాగా వేసి ఉన్నారని భద్రత బలగాలు చెప్తున్నాయి. కానీ కర్రిగుట్టలే ఎందుకు టార్గెట్ చేశారు.. ఆపరేషన్ కర్రీ గుట్టలు ఇప్పుడు ఎందుకు హాట్ టాపిక్ గా మారిపోయింది.. 2 వేల మంది సాయుధ బలగాలు. గంటల తరబడి కూంబింగ్. హోరాహోరీ ఎన్‌కౌంటర్. మోస్ట్ వాంటెడ్ మావోయిస్ట్ లీడర్ హిడ్మా కోసం ఆపరేషన్ జరుగుతుందని సంఘాలు చెప్తున్నాయి.. .ఛత్తీస్‌గఢ్, తెలంగాణ సరిహద్దులో టెన్షన్ వాతావరణం నెలకొంది. ములుగు జిల్లాలోని కర్రెగుట్టల్లో మావోయిస్టులు, CRPF బలగాల మధ్య బీకర కాల్పులు జరుగుతున్నాయి.. ఇటు తెలంగాణ అటు ఛత్తీస్గఢ్ కు కర్రిగుట్టలు విస్తరించి ఉన్నాయి.. కర్రెగుట్టల్లో మావోయిస్టులు ఉన్నారన్న సమాచారంతో ఛత్తీస్‌గఢ్, తెలంగాణ వైపు నుంచి కర్రెగుట్టలను ఒకేసారి చుట్టుముట్టారు CRPF జవాన్లు చుట్టూ ముట్టారు..

మావోయిస్టులు.. శాంతి చర్చలకు పిలుపు ఇచ్చారు. దండకారణ్యంలో కాల్పులు ఆపేస్తే.. చర్చలకు సిద్ధమని ముందుకు వచ్చారు. అయినా, కేంద్రం నుంచి ఎలాంటి స్పందన లేదు. ఆపరేషన్ కగార్ కొనసాగుతూనే ఉంటుందని తెలిపింది.. చతిస్గడ్ ఉప ముఖ్యమంత్రి మాత్రం చర్చల పత్తిపాదాలను ఆహ్వానించారు.. ఇది జరుగుతున్న తరుణంలోనే కర్రెగుట్టల వైపు ఆదివాసీలు ఎవరూ రావొద్దంటూ మావోయిస్టులు ఒక ప్రకటన చేశారు. గుట్ట చుట్టూ పేలుడు పదార్థాలు అమర్చినట్టు చెప్పారు. బచావో కర్రెగుట్టలు పేరుతో స్పెషల్ ఆపరేషన్ చేపట్టారు. మావోయిస్టులు దాగున్న ప్రదేశాన్ని గుర్తించి కర్రెగుట్టలను రెండు వైపుల నుంచి చుట్టుముట్టారు. కర్రిగుట్ట అటవీ ప్రాంతం నుంచి భద్రత బలగాలు ముందుకు సాగుతున్నాయి.. ఇరు దళాల మధ్య భారీ కాల్పులు జరుగుతున్నట్లుగా సమాచారం...

2 వేల మంది సీఆర్పీఎఫ్ భద్రతా బలగాలు కోబింగు ఆపరేషన్ చేస్తున్నాయి.. కర్రెగుట్టల్లో హిడ్మా దాగున్నాడని అంటున్నారు. దాదాపు దశాబ్ద కాలంగా పోలీసులకు, సీఆర్పీఎఫ్ సిబ్బందికి కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నాడు ఈ మోస్ట్ వాంటెడ్ మావోయిస్ట్ హిడ్మా. చిక్కడు దొరకడు టైప్‌లో అనేక ఎన్‌కౌంటర్ల నుంచి తప్పించుకుంటున్నాడు. మావోయిస్ట్ ఉద్యమంలో ప్రస్తుతం అందరికంటే ఫుల్ యాక్టివ్‌గా ఉన్నది హిడ్మానే. ఆయన సారథ్యంలోనే కోబ్రా, పోలీసులపై మెరుపు దాడులు జరుగుతున్నాయి. ఒక్క హిడ్మా కోసం కేంద్ర బలగాల ముందుకు సాగుతున్నాయి.... కర్రీ గుట్టలను పూర్తిగా రక్షించాలన్న లక్ష్యంతో భద్రతా బలగాలు ముందుకు వెళుతున్నట్టు చెప్తున్నాయి అయితే కర్రిగుట్టలో జరుగుతున్న ఆపరేషన్ పై పౌర హక్కుల సంఘాలు తీవ్రంగా ఆక్షేపిస్తున్నాయి ఒకవైపు చర్చల ప్రతిపాదన నడుస్తూనే మరోవైపు హత్యాకాండ కొనసాగించడం దుర్మార్గమని అంటున్నాయి ఎందుకు సంబంధించి పౌర సంఘాలు సమావేశమై ప్రభుత్వ చర్యలను తప్పుపట్టాయి కర్రెగుటల్లో జరుగుతున్న ఆపరేషన్ వెంటనే నిలుపుదల చేయాలని డిమాండ్ చేశాయి..

# పకడ్బందీగా 'భూభారతి' అమలు చేస్తాం

- 'ధరణి'తో నష్టపోయిన రైతులందరికీ న్యాయం
- భూ భారతి అవగాహన సదస్సులో పాల్గొన్న మంత్రి పొంగులేటి..
- అందరి ఆమోదయోగ్యంతోనే భూ భారతి చట్టాన్ని తీసుకొచ్చాం..
- అధికారులు భూ భారతి చట్టాన్ని దుర్వినియోగం చేస్తే కఠిన చర్యలు: మంత్రి పొంగులేటి

హైదరాబాద్ ఏప్రిల్ 22(సిద్దిపేట పవర్):

'భూభారతి' చట్టాన్ని పకడ్బందీగా అమ లు చేస్తామని, ధరణితో నష్టపోయిన రైతులందరికీ న్యాయం చేస్తామని రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. సోమవారం చందంపేట మండల కేంద్రంలో భూభారతి చట్టంపై నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలోని నాలుగు మం డలాలను పైలెట్ ప్రాజెక్టుగా తీసుకొని జూన్ 2 నుంచి ఇక్కడి భూసమస్యలన్నీ శాశ్వతంగా పరిష్కరిస్తామన్నారు. చందంపేటను పైలెట్ మండలంగా ఎంపిక చేస్తామన్నారు. సాగు చేసుకుంటున్న భూములకు పట్టాలు ఇవ్వలేదని కంభాలపల్లి, పొగిళ్ల, తెల్‌దేవరపల్లి గ్రామాలకు చెందిన నిర్వాసితులు, రైతులు మంత్రి దృష్టికి తీసుకురాగా, బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో ధరణితో మోసం చేసిందన్నారు. 'భూభారతి'తో సమస్యలన్నీ పరిష్కారం అవుతాయని మంత్రి హామీ ఇచ్చిరు. గతంలో పట్టాలు ఇచ్చిన డీలిమిటేషన్ ఫారెస్ట్ భూములను పరిశీలించి సాగులో ఉన్న రైతులకు పట్టాలు ఇస్తామన్నారు. అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. దేవరకొండ ఆర్డీవో రమణారెడ్డి అవగాహన పెంచుకొని రైతుల సమస్యలు పరిష్కరించాలన్నారు. ఈ సదస్సులో అదనపు కలెక్టర్ శ్రీనివాస్, ఎస్పీ శరత్‌చంద్రపవార్, ఏఎస్పీ మౌనిక, తదితరులు పాల్గొన్నారు.

**ప్రతీ మండలానికి సర్వేయర్‌ను నియమించాలి: ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం**

ప్రతీ మండలానికి ఒక సర్వేయర్‌ను నియమించాలని ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ధరణిని ప్రారంభించడంతో రైతులు అనేక సమస్యలు ఎదుర్కొన్నారని గుర్తు చేశారు. కొన్ని గ్రామాలు ధరణిలో బ్లాక్ చేశారన్నారు. క్షేత్రస్థాయిలో భూములు ఉన్నవారికి పట్టాలు ఇవ్వడం, ఆన్‌లైన్‌లో నమోదు వంటివి పూర్తిచేసి సమస్యలన్నీ పరిష్కరించాలన్నారు.

**డీఫారెస్ట్ భూములు ఇచ్చారు, పాస్‌పుస్తకాలు ఇవ్వలేదు: శేఖర్‌రెడ్డి, రైతు కంభాలపల్లి**

నాగార్జునసాగర్‌లో ముంపునకు గురికాగా, చందంపేట మండలంలోని కంభాలపల్లిలో అప్పటి ప్రభుత్వం ఐదు ఎకరాల భూమిని ఇచ్చింది. అప్పటి నుంచి భూమిని సాగు చేసుకుంటున్నాం. కానీ అటవీశాఖ అధికారులు భూమిని సాగు చేసుకోనివ్వడం లేదు. భూమిపై హక్కులు, పత్రాలు, పాస్‌పుస్తకాలు అందజేసి న్యాయం చేయాలి. భూభారతితో సమస్య పరిష్కారం అవుతుందని ఆశతో ఉన్నాం.

**గిరిజనుల సంక్షేమానికి కాంగ్రెస్ కృషి : ఎమ్మెల్సీ శంకర్‌నాయక్**

గిరిజనుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తోందని ఎమ్మెల్సీ శంకర్‌నాయక్ అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ధరణిని ఏర్పాటు చేసి రైతులను మోసం చేసిందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో భూభారతి చట్టాన్ని తీసుకువచ్చి భూసమస్యలన్నీ పరిష్కరించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు.

**బ్లాక్‌లో ఉన్న ఆరు గ్రామాల్లో సమస్యల పరిష్కారం : నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**

2027లో వచ్చిన ధరణి లో చందంపేట మండలంలోని ఆరు గ్రామాలు బ్లాక్ లో ఉన్నాయని, దీంతో రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, భూభారతితో ఈ సమస్యకు పరిష్కారం చూపుతున్నామని కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. భూభారతి ద్వారా తహసీల్దార్ మండల కేంద్రంలోనే అన్ని సమస్యలు 70శాతం పూర్తవుతాయని అన్నారు. పెండింగ్‌లో ఉన్న సమస్యలన్నీ పరిష్కరించుకోవాలని రైతులను కోరారు.

**భూసమస్యలన్నీ పరిష్కరించాలి : ఎమ్మెల్యే బాలునాయక్**

చందంపేట మండలాన్ని పైలెట్ ప్రాజెక్టుగా ఎంపికచేసి భూసమస్యలన్నీ పరిష్కరించాలని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లలో రైతుల సమస్యలను పట్టించుకోలేదన్నారు. భూభారతితో డీఫారెస్ట్, అసైన్డ్ భూముల సమస్యలు పరిష్కారం అవుతాయన్నారు. ఎస్ఎల్‌బీసీ సొరంగమార్గం పూర్తయితే దేవరకొండ నియోజకవర్గంలోని 1.50లక్షల ఎకరాలకు సాగునీరు అందుతుందన్నారు. రూ.1,800కోట్లను డిండి ప్రాజెక్టు నిర్మాణ పనులకు ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందన్నారు.

# మా ప్రభుత్వంలో దేనికి గ్యారెంటీ లేదు".. కాంగ్రెస్ ఎమ్మెల్యే సంచలన ఆడియో..

- సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న ఆడియో
- తాగు నీటి సమస్య తీర్చాలని ఎమ్మెల్యేని కోరిన వ్యక్తి
- త్వరలోనే నియోజకవర్గానికి 2 కోట్లు వస్తాయన్న ఎమ్మెల్యే
- ఎప్పుడు వస్తాయని అడిగితే గ్యారెంటీ లేదని చెప్పిన సంజీవ రెడ్డి

హైదరాబాద్ ఏప్రిల్ 22(సిద్దిపేట పవర్):

సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ కాంగ్రెస్ ఎమ్మెల్యే సంజీవ రెడ్డికి చేదు అనుభవం ఎదురైంది. కాంగ్రెస్ ఎమ్మెల్యే సంజీవ రెడ్డికి నియోజకవర్గ ఓటర్ ఫోన్ చేశాడు. దీనికి సంబంధించిన ఆడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. వేసవిలో తాగు నీటి సమస్య తీవ్రంగా ఉందని.. తీర్చాలని ఎమ్మెల్యేని ఓటర్ కోరాడు. త్వరలోనే తాగు నీటి కోసం నియోజకవర్గానికి రూ. 2 కోట్లు వస్తాయని ఎమ్మెల్యే చెప్పారు. ఎప్పుడు వస్తాయని అడిగితే గ్యారెంటీ లేదని సమాధానమిచ్చారు ఎమ్మెల్యే సంజీవ రెడ్డి.

మీ ప్రభుత్వంలో దేనికి గ్యారెంటీ లేదని ఓటర్ ప్రశ్నించగా.. అవును మా ప్రభుత్వంలో దేనికి గ్యారెంటీ లేదని ఎమ్మెల్యే బదులిచ్చారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో మీరు రాసిచ్చిన బాండ్ కి కూడా గ్యారెంటీ లేదని వ్యక్తి చెప్పడంతో ఎమ్మెల్యే షాక్ అయ్యారు. ప్రస్తుతం ఈ ఆడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఇది విన్న చాలా మంది నెటిజన్లు ప్రభుత్వం, ఎమ్మెల్యేపై ఫైర్ అవుతున్నారు. హామీలు ఇచ్చేముందు ఆలోచించాలని.. కనీస సౌకర్యాలు సైతం కల్పించకపోతే ఎలా? అంటూ ప్రశ్నిస్తున్నారు.






# స్థిరమైన అంకుర వ్యవస్థ కోసం ఆవిష్కరణలు

## పరిశ్రమల మధ్య మరింత సమన్వయం అవసరమన్న డాక్టర్ జితేంద్ర సింగ్



**సిద్దిపేట పవర్**సుస్థిరమైన అంకుర వ్యవస్థ కోసం ఆవిష్కరణలు, పరిశ్రమల మధ్య మరింత సమన్వయం అవసరమని కేంద్ర శాస్త్రసాంకేతిక, భూవిజ్ఞాన శాఖ సహాయ మంత్రి (స్వతంత్ర).. ప్రధానమంత్రి కార్యాలయం, అణుశక్తిఅంతరిక్ష శాఖలు, సిబ్బందిప్రజా ఫిర్యాదులుపింఛన్ల శాఖ సహాయ మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ అన్నారు. అడ్డంకులను చెరిపేసి పరిశ్రమలు, పెట్టుబడిదారులు, ప్రజలతో సహ భాగస్వాములతో భారతీయ విజ్ఞాన శాస్త్రం ఏకీకృతం కావాల్సిన సమయం ఆసన్నమైందని పేర్కొన్నారు. సీఎస్ఐఆర్ఐఐసీటీ, సీఎస్ఐఆర్సీసీఎంబీ, సీఎస్ఐఆర్ఎన్జీఆర్ఐ సంయుక్తంగా హైదరాబాద్‌లో నిర్వహించిన అంకుర సదస్సులో డాక్టర్ జితేంద్ర సింగ్ మాట్లాడుతూ శాస్త్ర విజ్ఞానం, ఆవిష్కరణల్లో భారత్ సమయం వచ్చిందన్నారు.శాస్త్రవేత్తలు, పారిశ్రామికవేత్తలు, విద్యార్థులు, విధాన నిర్ణేతలు హాజరైన ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. హైదరాబాద్‌కు చెందిన మూడు సీఎస్ఐఆర్ ప్రయోగశాలలు ఉమ్మడిగా చేపట్టిన అరుదైన కార్యక్రమాన్ని ప్రశంసించారు. "ఒకే గొడుగు కింద శాస్త్ర విజ్ఞానం, పాలన ఏకీకృతమైన ఇలాంటి దృశ్యం" సహకార, సమ్మిళిత ఆవిష్కరణల విషయంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ దార్శనికతను ప్రతిబింబిస్తోందని తెలిపారు. దేయాలు తిరిగే, కప్పలను కోసే కేంద్రాలుగా ప్రభుత్వ ప్రయోగశాలలుకున్న పేరును పోగొట్టేందుకు గట్టి ప్రయత్నం జరగాలని అన్నారు. ఒకప్పుడు సరైన ప్రచారం లేకపోవటంతో సీఎస్ఐఆర్ ప్రయోగశాలలు చేస్తున్న పనిని ప్రజలు తప్పుగా అర్థం చేసుకున్నారని పేర్కొన్నారు. “శాస్త్ర విజ్ఞానం కేవలం ఆయా కేంద్రాలకే పరిమితం కాకూడదు. మీరు వ్యవసాయంపై పని చేస్తుంటే.. రైతులను పిలిచి మీరు ఏం చేస్తున్నారో వారిని చూపండి” అని వ్యాఖ్యానించారు.

పరిశోధన, ఆవిష్కరణలకు సంబంధించి ప్రారంభంలోనే లోతుగా పరిశ్రమ ప్రమేయం ఉండాల్సిన అవసరాన్ని ఆయన ప్రధానంగా చెప్పారు. ఈ విషయంలో సీఎస్ఐఆర్ ఆరోమా మిషన్ విజయాన్ని ఉదాహరణగా తెలియజేశారు. వ్యవసాయ రంగంలో ఆరోమా మిషన్ ద్వారా 3,000 మందికి పైగా యువకులు ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలుగా మారారు. వారి కనీస వార్షిక ఆదాయం రూ .60 లక్షలుగా ఉందని చెప్పారు. వారిలో చాలా మంది డిగ్రీ కూడా పూర్తి చేయలేదు. "అదే నిజమైన పరివర్తన సాంకేతికత, జీవనోపాధి, గౌరవాల సమ్మేళనం" అని ఆయన వ్యాఖ్యానించారు.

భారత్ లో వేగంగా అభివృద్ధి చెందుతోన్న జీవసాంకేతిక రంగాన్ని ప్రస్తావిస్తూ.. 2014లో కేవలం 50 జీవ సాంకేతికత అంకురాలు మాత్రమే ఉన్నాయని డాక్టర్ జితేంద్ర సింగ్ గుర్తు చేశారు. ప్రస్తుతం ఆ సంఖ్య 10 వేలకు పైగా ఉందన్నారు. కేవలం అంకెలే కాదు.. జీవ సాంకేతిక రంగం విలువ కూడా 10 బిలియన్ డాలర్ల నుంచి 170 బిలియన్ డాలర్లకు పెరిగింది. “ఇది కేవలం వృద్ధి మాత్రమే కాదు, ఇది విప్లవం” అని అన్నారు. బయోఈ3, నేషనల్ క్వాంటమ్ మిషన్ వంటి ప్రభుత్వ ప్రత్యేక విధానాలను ఈ సందర్భంగా ఉదహరించారు.సీఎస్ఐఆర్‌లో అంతర్గతంగా, తన సొంత మంత్రిత్వ శాఖలో వివిధ విభాగాల మధ్య సమన్వయం తగ్గి విడి విడిగా పనిచేయటంపై ఆందోళన వ్యక్తం చేశారు. వివిధ కార్యక్రమాలు వివిధ విభాగాలు పునరావృతం చేయకుండా ఏకీకృతంగా నిర్వహించేలా చూసేందుకు అణుశక్తి, అంతరిక్షం, బయోటెక్నాలజీ సహా అన్ని శాస్త్ర విజ్ఞాన విభాగాల నెలవారీ సంయుక్త సమావేశాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. “మన పక్కనున్న ప్రయోగశాలలు చేస్తున్న వాటి గురించి తెలియనప్పుడు మనం అంతర్జాతీయంగా ఎలా పోటీ పడగలం?” అని ఆయన ప్రశ్నించారు.

అణు రంగం ద్వారాలు తెరిచే ప్రణాళికలను కూడా మంత్రి ప్రకటించారు. ఒకప్పుడు శాస్త్రీయ అంశాలకు సంబంధించి గోప్యత అవసరం ఉండేదని, కానీ ప్రస్తుత వాస్తవిక పరిస్థితులకు అనుగుణంగా నడుచుకోవాల్సి ఉందని అన్నారు. “గూగుల్ మన జీవితాల్లోకి తొంగి చూడగలిగినప్పుడు, గోప్యత పేరుతో భాగస్వాములకు సమాచారం అందుబాటులో ఉండకుండా చేయటంలో అర్థం ఏమిటి?” అన్ని ఆయన ప్రశ్నించారు.వాస్తవికమైన, డిమాండ్ ఆధారిత ఆవిష్కరణలకు మంత్రి ఒక మంచి ఉదాహరణను ఇచ్చారు. "పరిశ్రమనే మ్యాపింగ్ చేయనివ్వండి. మొదటి రోజు నుంచే పెట్టుబడి పెట్టనివ్వండి. వారు రూ.20 పెడితే మీ అంకురం విఫలం కాకుండా చూసుకుంటారు”' అంటూ పరిశోధకులను ప్రోత్సహించారు. పరిశ్రమను కేవలం వినియోగదారుడిగానే కాకుండా సహ పెట్టుబడిదారుడిగా చూడాలని అన్నారు.

2014 నుండి సీఎస్ఐఆర్, డీఎస్ఐఆర్ బడ్జెట్‌లు 230% పైగా పెంచి ప్రభుత్వం గణనీయంగా మద్దతునిచ్చినప్పటికీ.. నిజమైన సుస్థిరత స్వయం సమృద్ధి, ప్రభుత్వప్రైవేట్ భాగస్వామ్యంలో ఉంటుందని డాక్టర్ జితేంద్ర సింగ్ అంగీకరించారు. ”అంకురాలను మొదలుపెట్టవచ్చు కానీ వాటిని నిలబెట్టుకోవటం సవాలే. సామాజిక, ఆర్థిక అంశాలకు అనుగుణంగా ఆకాంక్ష ఉండాలి” అని అన్నారు.శాస్త్ర విజ్ఞాన వారసత్వం, సాంకేతిక పరిజ్ఞానాల ప్రత్యేక సమ్మేళనంతో భారత శాస్త్ర విజ్ఞాన ఆధారిత అభివృద్ధి ఎజెండాకు నాయకత్వం వహించడానికి హైదరాబాద్ మంచి స్థానంలో ఉందని తెలియజేస్తూ డాక్టర్ జితేంద్ర సింగ్ తన ప్రసంగాన్ని ముగించారు. “ఇది కేవలం హైదరాబాద్ లేదా సీఎస్ఐఆర్ గురించి మాత్రమే కాదు. ఇతరుల నీడలో ఉండే స్థాయి నుంచి బయటపడి ప్రపంచ ఆవిష్కరణలకు భారత్ నాయకత్వం వహించటం గురించి” అని వ్యాఖ్యానించారు. దశాబ్ద కాలంలోనే ప్రపంచ ఆవిష్కరణల సూచీలో భారత్ 81 నుంచి 39కి ఎగబాకింది. ఇలాంటి సమయంలో జరిగిన ఈ కార్యక్రమం శాస్త్ర విజ్ఞానాన్ని మరింత ప్రజల్లోకి తీసుకెళ్లటం, యువత సాధికారత, భారత్‌ను ప్రపంచ ఆవిష్కరణల శక్తి కేంద్రంగా భారతదేశాన్ని నిలబెట్టాలన్న కేంద్ర ప్రభుత్వ సంకల్పానికి గుర్తుగా నిలిచింది.

# ఇంటర్ ఫలితాల్లో ప్రభంజనం సృష్టించిన దీక్ష అకాడమీ

- స్టేట్ ఫస్ట్ ర్యాంకు సాధించిన విద్యార్థులు ప్రియాంక ప్రియదర్శిని లు
- రాష్ట్రస్థాయి లో 3 వ, 5 వ ర్యాంక్ సాధించిన విద్యార్థులు

**సిద్దిపేట టౌన్:** ఇంటర్ ఫలితాల్లో ప్రభంజనం స్థానిక దీక్ష అకాడమీ విద్యార్థులు ప్రభంజనం సృష్టించినట్లు ప్రిన్సిపాల్ బ్రహ్మానందరెడ్డి ,కళాశాల డైరెక్టర్లు సుధాకర్ రెడ్డి లు చెప్పారు అకాడమీ కి చెందిన మెదటి సంవత్సరం ఫలితాల్లో విద్యార్థులు ఎం పి సి విభాగం లో ప్రియాంక , ప్రియదర్శిని లకు 470కి గాను 468 సాధించి రాష్ట్ర స్థాయిలో మొదటి ర్యాంకు సాధించినట్లు చెప్పారు అఖిల, శిరీష, హారిక లకు 466 మార్కులతో రాష్ట్ర స్థాయి లో 3 వ ర్యాంక్ సాధించినట్లు చెప్పారు మనస్విని నిఖిత లు 465 మార్కులతో 5 వ స్థానంలో నిలిచినట్లు చెప్పారు 14 మంది విద్యార్థుల కు 460 మార్కులు ధరించినట్లు తెలిపారు మెదటి సంవత్సరం బి పి సి విభాగం లో ఎస్టర్ రాణి 440 మార్కులకుగాను434, భవాని 433 మార్కులు సాధించి ప్రతిభ కనబరిచినట్లు చెప్పారు . ఇంటర్ రెండవ సంవత్సరం ఫలితాల్లో బి పీ సి విభాగంలో నవ్యశ్రీ 1000 మార్కులతో 984 ,ఎం పి సి లో 974 మార్కులు సాధించి రాష్ట్ర స్థాయిలో అత్యుత్తమ ప్రతిభ చాటినట్లు చెప్పారు

Sri DEEKSHA IIT / NEET ACADEMY
Adres : Above More Super Market, Hyderabad Road,Siddipet
Cell : 9666666024, 8639465558, 9347239541
MPC -I

468
470
K.Y.PRIYADARSHINI
H.T.NO. 2547102229
State 1st Rank

Sri DEEKSHA IIT / NEET ACADEMY
Adres : Above More Super Market, Hyderabad Road,Siddipet
Cell : 9666666024, 8639465558, 9347239541
BiPC -I

434
440
G.ESTHER RANI
H.T.NO. 2547100381
State 3rd Rank

Sri DEEKSHA IIT / NEET ACADEMY
Adres : Above More Super Market, Hyderabad Road,Siddipet
Cell : 9666666024, 8639465558, 9347239541
MPC -I

468
470
T.PRIYANKA
H.T.NO. 2547102293
State 1st Rank

### ఇంటర్ మొదటి సంవత్సరం ఫలితాల్లో స్టేట్ ఫస్ట్ ర్యాంక్ సాధించిన

# తిమ్మాయపల్లి విద్యార్థి

**సిద్దిపేట టౌన్**సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం తిమ్మాయిపల్లి గ్రామానికి చెందిన చల్లారం నవిత మల్లారెడ్డి దంపతుల కుమారుడైన చల్లారం రాజశేఖర్ రెడ్డి ఇంటర్ మొదటి సంవత్సరం ఫలితాల్లో ఎంపీసీ గ్రూపులో 470 మార్కులకు 468 మార్కులు పొంది రాష్ట్రస్థాయిలో ప్రథమ ర్యాంకును సాధించాడు. కరీంనగర్ లోని ఎస్ వి జె సి కాలేజ్ లో చదువుతున్న విద్యార్థి వారి తల్లిదండ్రులు పడుతున్న కష్టాలను గుర్తించి, శ్రమించి రాష్ట్రస్థాయిలో ప్రథమ ర్యాంకు సాధించాడు. విద్యార్థి చల్లారం రాజశేఖర్ రెడ్డి తల్లిదండ్రులు నవిత మల్లారెడ్డిలు వ్యవసాయం చేస్తూ, కూరగాయల పండిస్తూ సిద్దిపేటలో అమ్ముతూ క ష్టపడి పిల్లల్ని చదివించడం జరుగుతుంది.వారి కుమారుడు రాష్ట్రస్థాయిలో ర్యాంకు సాధించడం చాలా సంతోషమని అన్నారు.




## కుల బంధనాల విముక్తే నా ధ్యేయం

# డా.బి.ఆర్.అంబేడ్కర్

"కుల సంబంధాలనే బంధనాలలో ప్రజలు చిక్కుకున్నారు.ఈ బంధనాల నుంచి వారు విముక్తి కాకుండా ప్రగతి సాధించలేరు.స్వేచ్ఛ, సమానత్వం,సౌభ్రాతృత్వం అనే నైతిక విలువల ద్వారా కుల బంధాల నుంచి వారు విడుదల కావాలి.ఆనాడే సమాజ,దేశ ప్రగతి సాధ్యం.ఈ విడుదల కేవలం విద్యద్వారా తప్ప మరేవిధంగాను సాధ్యం కాదు.ఉన్నత విద్య రాజ్యాధికారానికొక సాధనం కూడా.కుల నిర్మూలన జరగనిదే సమూల మార్పు సాధ్యం కాదు.కులం పునాదులపై జాతిని,నీతిని నిర్మించలేము."

|తుక్కోజి గణేష్ బాబు సీనియర్ జర్నలిస్టు సిద్దిపేట

